

'అన్నమాచార్య'లో ప్రాంగణ ఎంపికలు



ఎంపికైన విద్యార్థులతో కళాశాల అధ్యాపక బృందం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో హెటిరో కంపెనీకి చెందిన టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. నిర్ధారణ నిర్ధారణలో ట్రైనీలుగా పనిచేయుటకు బి ఫార్మసీ విద్యార్థులకు ఈ ఎంపికలు నిర్వహించి నిర్వహించి చివరి దశ మౌఖిక పరీక్షకు 20 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత తెలిపారు. మౌఖిక పరీక్షలో కూడా అర్హత సాధించిన విద్యార్థులకు ఏడాదికి సుమారు రూ.2.8 లక్షలు ప్యాకేజీ ఉంటుందని తెలిపారు. నియామకాలకు సంబంధించి విద్యార్థులు చక్కటి ప్రదర్శన ఇచ్చినందుకు ఆమె విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్‌రెడ్డి, కార్యదర్శి గంగిరెడ్డి, డాక్టర్ సి.రామచంద్ర హెటిరో నియామక అధికారిని, విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి నరసింహులు, డాక్టర్ ఎం.శిరీష, డాక్టర్ హంసబేగ్, మహేంద్ర పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులు వీరే..

- తొలివిడతలో కడప, అన్నమయ్యలో ముగ్గురు చొప్పున ఎంపిక
- తేలని జనసేన ఆశావహుల భవితవ్యం
- సంబరాల్లో టిడిపి శ్రేణులు



ఆర్.మాధవిరెడ్డి (కడప) | బిటెక్ రవి (పులివెందుల) | పుట్టా సుధాకర్‌యాదవ్ (మైదుకూరు) | ఎం.రాంప్రసాద్‌రెడ్డి (రాయచోటి) | ఎన్.కిశోర్‌కుమార్‌రెడ్డి (పీలేరు) | డి.జయచంద్రారెడ్డి (తంబళ్లపల్లి)

ఎట్టకేలకు టిడిపి అభ్యర్థుల నిరీక్షణ ఫలించింది. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ సంయుక్తంగా 99 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేశారు. కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన మూడేసి చొప్పన ఆరు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. టికెట్ల ఖరారు కోసం నెలల తరబడి నిరీక్షించిన అభ్యర్థుల అనుచరులు బాణాసంచా పెద్దఎత్తున పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/యంత్రాంగం

ప్రతిపక్ష టిడిపి కడప జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటి ంచింది. కడప అసెంబ్లీ అభ్యర్థిగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్, పులివెందుల అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్లను ప్రకటించింది. కమలాపురం, ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి బిజెపి నుంచి తీవ్రమైన పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో వాయిదా వేసినట్లు తెలుస్తోంది. జమ్మలమడుగు నియోజకవర్గ వ్యాప్తంగా తనదైన శైలిలో భూపేష్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించడం ద్వారా యువత, మహిళల్లో పెంచుకున్న క్రేజ్‌ను నిర్లక్ష్యం చేయడం అసంతృప్తి కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్య ర్థులను ప్రకటించింది. జిల్లా కేంద్రమైన రాయచోటి అసెంబ్లీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తంబళ్లపల్లి అభ్యర్థిగా దాసరిపల్లె జయచంద్రారెడ్డి, పీలేరు అభ్యర్థిగా నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్లను ప్రకటించింది. టికెట్లు దక్కిన నాయకుల అనుచరులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుం టుంటుండడం గమనార్హం. శుక్రవారం రాత్రి అసెంబ్లీ టికెట్ ఇవ్వడం లేదనే సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యేలు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి అనుచరులు తెలుగుదేశం పార్టీ జెండాకు లక్కిరెడ్డిపల్లె నాలుగు రోడ్ల కూడలిలో నిప్పంటించడం ద్వారా తీవ్రమైన నిరసన వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. కడప, అన్నమయ్య జిల్లాలోని ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో అసంతృప్తుల బెడద భగ్గుమంది. టికెట్లు దక్కించుకున్న నాయకుల అనుచరులు పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్న భిన్నమైన వాతావరణం నెలకొనడం విశేషం. రాయచోటి టికెట్ కోసం నిరీక్షించిన నలుగురు ఆశావహుల్లో ఎనలేని ఉత్కంఠకు తెరపడింది. టికెట్ దక్కించుకున్న నాయకులు ఎన్నికల ప్రచారం, ఇతర ఎత్తుగడల్లో నిమగ్నం కానున్నట్లు తెలుస్తోంది.



నిరసన తెలుపుతున్న శంకర్ అనుచరులు

మాజీ ఎమ్మెల్యే శంకర్ అనుచరుల నిరసన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ అనుచరులు టిడిపి కార్యాలయంలో జెండాలను తొలగించి, బ్యానర్లను ధ్వంసం చేసి అధినేత చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి కుటుంబానికి ఎదురొడ్డి ఐదేళ్లపాటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ జి.శంకర్ యాదవ్ టిడిపిని నిలబెట్టారన్నారు. అటువంటి వ్యక్తిని కాదని కేవలం ఆరు నెలల్లో పార్టీలో చేరిన వ్యక్తికి ఎలా టికెట్టు కేటాయిస్తారని ప్రశ్నించారు. కేవలం బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టే శంకర్ యాదవ్‌ని పక్కన పెట్టారని ఆరోపించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి టికెట్‌పై అధినేత పునరాలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు. టిడిపికి పలువురు బూత్ కమిటీ మెంబర్లు, క్లస్టర్ ఇన్ చార్జులు, శంకర్ అభిమానులు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.



రాయచోటిలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి, అభిమానులు

ఆర్ఆర్ అనుచరులు రాజీనామా

ప్రజాశక్తి-రాయచోటి

25 ఏళ్లు పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నియోజకవర్గంలో పార్టీని భుజ స్కాందాలపై నడిపిన నాయకుడు రమేష్ కుమా ర్‌రెడ్డి అని అలాంటి వ్యక్తి టికెట్ ఇవ్వకుండా వేరే వారికి టికెట్ ఇచ్చారని టిడిపి శ్రేణులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. మాజీ జడ్‌పిటిసి నర్సారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్, టిడిపి పట్టణ రూరల్ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, ఐటిడిపి రూరల్ కో-ఆర్డినేటర్ రాంభూపాల్‌రెడ్డి, సత్యరెడ్డి, దివ్య కుమార్‌రెడ్డి రాజీనామా చేసినట్లు శనివారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. నియోజకవర్గంలో 11 మంది క్లస్టర్ ఇన్‌ఛార్జులు, నలుగురు యూనిట్ ఇన్‌ఛార్జులు, 286 మంది భూత్ కమిటీ సభ్యులు, ఆరుగురు పార్టీ మండల అధ్యక్షులు, ఒకరు పట్టణ అధ్యక్షులు, 8 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు, ఒకరు తెలుగు యువత నాయకులు, 20 మంది ఐటిడిపి సభ్యులు, మాజీ జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ప్రస్తుత 9 మంది సర్పంచ్‌లు, 80 మంది గ్రామ కమిటీ అధ్యక్షులు రాజీనామా చేశామన్నారు. రాజీనామా పత్రాలను టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజుకు పంపిస్తున్నామన్నారు. తమ నాయకుడు రమేష్ కుమార్‌రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకున్న అయన అడుగు జాడలో నడుస్తామన్నారు.

టిడిపి జెండాను ఎగురవేస్తాం : 'మండిపల్లి'

ప్రజాశక్తి - రాయచోటి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి జెండాను ఎగురవేయడానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పోరాటానికి సిద్ధం కావాలని నియోజక వర్గ మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి నియోజకవర్గ ప్రజల ఆదరణ అభి మానం కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం తన నాయకత్వాన్ని గుర్తించి బలపరిచి తెలుగుదేశం అభ్యర్థిగా టికెట్ కేటాయించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులను, కార్యకర్తను కలుపుకొని పోయి గెలుపు బావుట ఎగర వేస్తానన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చేందుకు కృషి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గడప తొక్కి ప్రజలతో మమేకమై పార్టీని గెలిపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పటి నుంచి ఇంకొక లెక్కగా తెలుగుదేశం పార్టీని ముందు తీసుకెళ్తారన్నారు. తన తండ్రి మండిపల్లి నాగిరెడ్డి సోదరుడు నారాయణరెడ్డి ఆశయ సాధన కోసం తనకు మంచి అవకాశం వచ్చిందని తెలిపారు. తనకు రాజకీయాలు, పోరాటాలు కొత్త కాదని, చిన్ననాటి నుంచి ఇలాం టివి చూసేసాను అన్నారు. తెలుగుదేశం పార్టీ రాయచోటిలో గెలవవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. **మండిపల్లి భవనంలో సంబరాలు..** రాంప్రసాద్‌రెడ్డికి టిడిపి టికెట్ కేటాయించడంపై టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి చేరుకొని ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాణా సంచాల పేల్చి, స్వీట్లు పంచి పెట్టుకున్నారు.



రాజీనామా పత్రాలు చూపిస్తున్న ఆర్ఆర్ అనుచరులు

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు చర్యలు

- కర్నూల్ రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని కర్నూల్ రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు అన్నారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని ఎస్‌పి బి.కృష్ణారావుతో కలిసి తనిఖీ చేశారు. మొదటగా ఆయనకు పోలీసులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మద్యం డబ్బు బార్డర్ చెక్‌పోస్టుల వద్ద అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల రికవరీ, రోడ్డు ప్రమాదాలు రాత్రి పూట గస్తీ, నాన్ బైలబుల్ వారెంట్, మర్డర్ కేసులు, ముద్దాయిల అరెస్టులు తదితర పెండింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుధాల లైసెన్సుల డిపాజిట్లు, రౌడీ షీటర్లు, సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎన్నికలలో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ టీం వర్గ పనిచేసి ఎన్నికలను ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని జిల్లాలో నేరాలతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య బాగా తగ్గించామన్నారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. జిల్లాలో ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగిన టెలి కాన్ఫరెన్స్‌లో వెంటనే అప్రమత్తం చేస్తున్నామని డిఐజి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన డిపిఒలోని అన్ని విభాగాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పిసిఆర్‌బి విభాగంలో మహిళలపై జరిగే నేరాలు, ఎస్సీ, ఎస్టీ నేరాలు ఇతర ముఖ్యమైన రికార్డులను పరిశీలించారు. అందరూ టీం వర్క్ ఏర్పడి భద్రతాపరంగా గట్టి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు పి.డాక్టర్ వి.బి.రాజ్ కమల్, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న కర్నూలు రేంజ్ డిఐజి విజయరావు

రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి - రాయచోటి

రాజకీయ పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు-2024, ఓటర్ల జాబితా, సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలపై, ఓటర్ల జాబితాలో, ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏ అంశాల పైన, ఏవైనా ఫిర్యాదులు చేస్తే వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాస్థాయిలో ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులకు, మండల స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ఆర్ఒలకు, తహశీల్దార్లకు రెండు వారాలు శిక్షణ పూర్తయిందని తెలిపారు. కౌంటింగ్ హాల్స్‌పై వచ్చే వారంలో సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్ఒలు, ఇఆర్ఒలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - రాయచోటి

మార్చి 3, 4 ,5 తేదీలలో నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.కొండయ్య తెలిపారు. శనివారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో పల్స్ పోలియో రూట్ సూపర్‌వైజర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ రెండు పోలియో చుక్కలు వేయాలని కోరారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారిణి డాక్టర్ ఉషశ్రీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 162 పల్స్ పోలియో కేంద్రాలు, 46 మొబైల్ కేంద్రాలు 45, ట్రాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 160 రూట్లుగా విభజించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1,94000 వేల మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలలో మొబైల్ సిబ్బంది పర్యటించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ మాట్లాడుతూ మొదటి, రెండు, మూడు రోజులు నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని గురించి, రిపోర్టులను గురించి క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో దేవ శిరోమణి, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

పోస్టల్ బ్యాలెట్లపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - రాయచోటి

పోస్టల్ బ్యాలెట్ పేపర్లపై అసెంబ్లీ స్థాయి నోడల్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, ధనలక్ష్మి, రవిప్రసాద్, జయరాముడు పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, ఇటిపి బిఎస్‌లపై అసెంబ్లీ స్థాయి నోడల్ అధికారులకు ఎన్నికల శిక్షణ తరగతుల అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, డిపిఒ ధనలక్ష్మి , పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి రవి ప్రసాద్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ప్యాలెట్ల నోడల్ అధికారి రవి ప్రసాద్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌లను అత్యంత గోప్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. 80 సంవత్సరాల వయస్సు దాటిన ఓటర్లకు మొబైల్ పోస్టల్ బాక్సులు నిర్వహించాలన్నారు. ఇటిపిబిఎస్‌పై మాట్లాడుతూ ఇ-బ్యాలెట్ పేపర్లు సాయుధ దళాలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

విద్యార్థులు ఉన్నతాశయంతో చదవాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థులు ఉన్నతాశయంతో విద్యను అభ్యసిస్తూ మహోన్నత శిఖరాలను అధిరోహించాలని విఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి, ప్రముఖ పద్య కవి జలకనూరి మురళీధర్ రాజు తెలిపారు. శనివారం పీలేరు టిటిడి కళ్యాణ మండపంలో స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పీలేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి ఉజ్వల భవిశ్యత్తు కోసం పాటు పడుతున్న శ్రీచైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల క ృషి అభినందనీయమైనదని కొనియాడారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వ ృథా చేయకుండా అధ్యాపకులు నేర్పిన విద్యను సద్వినియోగం చేసుకుంటూ మంచి పేరు, ప్రఖ్యాతలు పొందాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలువురికి జ్ఞాపికలను బహూకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆర్.సుధానందరెడ్డి, ప్రిన్సిపల్ కె.నాగార్జున్‌రెడ్డి, డైరెక్టర్లు పి.జనార్ధనరెడ్డి, ఎం.లోకేశ్వర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్ నాయుడు, ఎస్.చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థికి జ్ఞాపిక అందిస్తున్న అతిథులు

చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం



మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న నాయకులు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని టిడిపి రాజంపేట ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గాంధీపేట రమణ, మండల పార్టీ అధ్యక్షులు గుర్రం మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీపేట, కోనేటివీధి, చాకలవీధి ప్రాంతాల్లో వారు నాయకులతో కలసి పర్యటించి, మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ సర్కార్‌లో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కడితే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉండదన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో పొందు పరిచిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. బడుగులకు న్యాయం జరగాలంటే టిడిపి, జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో ఆయనకు సాటి ఎవరూ లేరన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోసూరి చంద్రమౌలి, సైదు, కోసూరి రమేష్, పివి నారాయణ, రెడ్డి, రాజేంద్రాచారి, మురళి, ఆనంద, గోవిందు, తాహీర్, ప్రశాంత్, ప్రసాద్, రమణ, సతీష్, డిష్ బ్రదర్స్, ఆదినారాయణ పాల్గొన్నారు.

నేడు పిఆర్ జిల్లా ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి - కడప ప్రతినిధి : ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంకా మల్లేశ్వరరెడ్డి, బసిరెడ్డి శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హాలులో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా యూనిట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. గత నెల రోజులుగా ఉమ్మడి కడప జిల్లాలోని 13 తాలూకాల్లో ఎపి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం ఆయా తాలూకాలకు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నామని తెలిపారు. ఈ నెల 25న 13 తాలూకాలకు చెందిన నూతన కార్యవర్గ సభ్యులు హాజరై జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర కార్య వర్గాన్ని ఎన్నుకుంటాయని తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : అన్ని దానాలలోకి అన్నదానం మహాదానమని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. లయన్స్ క్లబ్ సీనియర్ ప్రతినిధి నాసీరుద్దీన్ తల్లి మహబూబ్ జాన్ జ్ఞాపకార్థం శనివారం పాత బస్టాండు కూడలిలో రాజంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. రాజంపేట మండల పరిసర ప్రాంతాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సేవ చేయడానికి తమ సంస్థ ప్రతినిధులు సదా సిద్ధంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనిగలపాటి చంద్ర నాయుడు, సభ్యులు ఎం.రామకృష్ణనాయుడు, షేక్ అబ్దుల్లా, ఎ.వెంకటసుబ్బయ్య నాయుడు, కార్యదర్శి నరసింహరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కలకలం

ప్రజా'దృష్టి'

వైవీయూలో కలుషిత ఆహారం ఘటన కలంకలం రేపింది. ఆహారాన్ని తయారు చేయడం మొదలుకుని వడ్డించే వరకు ఉన్నత ప్రణామాలను పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. యూనివర్శిటీ ఉన్నతాధికార యంత్రాంగం విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఆహార పదార్థాల విషయంలో నిరంతర పరిశీలన చేయాలి. హాస్టల్‌లో ఆహారాన్ని తయారు చేసే సిబ్బంది శుచి, శుభ్రత పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వండిన ఆహారాన్ని పరిశీలించడానికి శాంపిల్స్‌గా తెప్పించుకుని ఓ ఉన్నతాధికారి ఆహారాన్ని తీసుకున్న అనంతరం విద్యార్థులకు వడ్డించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిపక్షంలో అనుకోని సంఘటనలు చోటుచేసుకుంటే నష్టం జరిపోతుంది. అనంతరం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా ఉంటుందనడంలో సందేహం లేదు. తరువాత ఎవరి మీద చర్యలు తీసుకున్నా ఎటువంటి ఫలితమూ ఉండదని గ్రహించాలి. ఆర్నెళ్ల కిందట అన్నమయ్య జిల్లా సంబేపల్లి గురుకుల పాఠశాలలో ఇటువంటి సంఘటన చోటుచేసుకోవడం తెలిసిందే. ఏడాదిలో ఒకటి, రెండు హాస్టళ్లలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడం పరిపాటిగా మారింది. ఇటువంటి సంఘటనల నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆలోచించాలి. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల ఆహారం విషయంలోనే నిర్లక్ష్యం కొనసాగితే నోరులేని బాలల హాస్టల్స్‌లో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో ఆందోళన కలిగిస్తోంది. శుక్రవారం వైవీయూలో చోటు చేసుకున్న కలుషిత ఆహారం సంఘటనలో 29 మంది అస్వస్తతకు గురైన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు హాస్టళ్లపై దృష్టి సారించాల్సి ఉంది. దీనిపై వైవీయూ ఉన్నతాధికార యంత్రాంగం విచారణ చేపట్టాలి. ఈ సంఘటనలో వైవీయూ ఉన్న తాధికార యంత్రాంగం చురుకుగా స్పందించి, హాస్పిటల్‌లో విద్యార్థులు కోలుకునే వరకు అప్రమత్తంగా వ్యవహరించడం మంచి పరిణామం. కానీ సంఘటనకు పూర్వమే జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేది. విద్యార్థి సంఘాల ఆందోళనలతో యంత్రాంగం అప్రమత్తమైందని చెప్పవచుఛ్చు. ఆహారం కలుషితం కావడానికి గల కారణాలేమిటో ఆరా తీయాలి. ఎక్కడ పొరపాటు దొర్లిందో గుర్తించాలి. భవిష్యత్‌లో ఇటువంటి నిర్లక్ష్యపు సంఘటనలు పునరా వృతం గాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

'నల్లారి'కి టికెట్ కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి-మదనపల్లి : పీలేరు నియోజకవర్గానికి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో స్థానిక నిమ్మనపల్లి సర్కిల్‌లో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ నల్లారి కుటుంబం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అమర్నాథ్‌రెడ్డి మంత్రిగా జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన తనయుడు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ టిడిపిలో కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మహిళా కార్యదర్శి విజయమ్మ, రామమూర్తి, యాలగిరి దొరసామినాయుడు, రామమూర్తి, నవీన్ కుమార్ రెడ్డప్ప, అన్వర్ భాష, గండికోట గణేష్ పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎపిఐఐసి డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సీతారామపురం గ్రామానికి చెందిన కోడూరు శివ కుటుంబానికి వేణుగోపాల్‌రెడ్డి శనివారం తన కార్యాలయంలో రూ.17 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. తమకు ఈ సహాయ నిధి అందడంలో తోడ్పాటునందించి సహాయం చేసిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.శీను, శివ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : వైసిపి పాలనలో విద్యార్థులు, యువతీ, యువకుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడిందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ వైఖరితో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నాయకులు పటాన్ అంజద్ భాషా, తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి సుహేల్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు హరి వరప్రసాద్, పెంచలయ్య పాల్గొన్నారు.


మహేష్ కుటుంబానికి నగదును అందిస్తున్న నారాయణరెడ్డి

దళిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల పరిధిలోని కదిరినాథునికోట గ్రామంలోని చెన్నయ్యగారిపల్లి దళితవాడకు చెందిన మహేష్ అనారోగ్యంతో వారం క్రితం మృతి చెందాడు. తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి తండ్రి దాసరిపల్లి నారాయణరెడ్డి శనివారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. బాలింత తల్లిగా ఉన్న మహేష్ భార్య కు కుటుంబ అవసరాల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని నారాయణరెడ్డి అందించారు.

ఇష్టంతో చదివితే విజయం సొంతం

ప్రజాశక్తి-బి.కొత్తకోట


విద్యార్థికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపల్

పట్టణంలోని సుంకు ఉష గౌతమి మెమోరియల్ జూనియర్ కళాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్ మాట్లాడుతూ విద్యార్థులుకు విలువలతో కూడిన విద్యను అందించడంలో సుంకు ఉష గౌతమి మెమోరియల్ జూనియర్ కాలేజ్ ముందుందని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టంతో చదివితే విజయం సొంతం అవుతుందని అన్నారు. చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తీసుకోని రావాలని కోరారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లి సమీపంలో ఉన్న బహుదనది తీరాన నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్టానను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఉపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డి, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, రామచంద్ర, శ్రీనివాసులురెడ్డి, కుమార్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి పీడీ శివయ్య

ఇళ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు :పీడీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా త్వరితగతిన చెల్లింపులు జరిగే విధంగా ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో స్టేజ్ అప్‌డేషన్స్ చేయాలని ఇన్‌ఛార్జి హౌసింగ్ పీడీ శివయ్య పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి ప్రతిరోజు మూడు లక్షలకు తక్కువ లేకుండా ఖర్చు పెట్టాలని గృహ నిర్మాణ శాఖ క్షేత్రస్థాయిలో పని చేస్తున్న మండల సహాయక ఇంజినీర్లను, ఇంజినీర్ అసిస్టెంట్‌లను, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. అధికారుల పనితీరు మారకపోతే వేటు తప్పదని గట్టిగా మందలించి ఆదేశించారు. వారంలో మూడు రోజులు నియోజకవర్గ ఉప సంకేతిక అధికారులు వారికున్న పరిధిలో ఏ మండలాల్లో జాబితాలో ఉన్నాయో ఆ మండలాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.


మాట్లాడుతున్న ఖలీల్ అహ్మద్

టిడిపి, జనసేన కూటమిలో మైనార్టీలకు చోటులేదు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

టిడిపి-జనసేన ప్రకటించిన తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు ఒక్క మైనార్టీ అభ్యర్థికి అవకాశం ఇవ్వకపోవడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకి మైనార్టీలపై ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలిసిపోయిందని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల తొలి జాబితా విడుదలతో చంద్రబాబు నిజస్వరూపం బయటపడిందని, ఈ విషయంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్పతనం అర్థమవుతుందని అన్నారు. కులం, మతం చూడమని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సంక్షేమానికి పాటుపడుతుంటే చంద్రబాబు మాత్రం తన వర్గీయులకు తప్ప మైనార్టీలకు విలువ లేనివిధంగా ప్రకటించడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముస్లిం మైనార్టీలు మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయుబ్‌బాసా, వైసిపి నాయకులు రాయల్ సలీం, గుమ్మడికాయల చాంద్ బాషా, సద్దాం, ఎంఎల్‌ఒ ఇంతియాజ్, సెల్‌షాప్ షఫీ పాల్గొన్నారు.

హెచ్‌ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నటరాజ కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్‌ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బస్ స్టాండ్ సర్కిల్‌లో వీధి నాటకాల ద్వారా హెచ్‌ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలసి జీవించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట్రామయ్య, డాక్టర్.స్టిఫెన్, చంద్ర మోహన్, బాలాజీ, కృషి సంస్థ పియు గుర్రంకొండ ఒఆర్‌డబ్ల్యూఇలు, సావిత్రి, కళావతి, పిఇలు నాగరాణి, రెడ్డిప్యారి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న నటరాజ కళాజాత బృందం

ప్రజల వద్దకే పాలన : 'గడికోట'


శ్రీకాంత్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-చిన్నమండెం

గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన అందుతుందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బోనమలలో ఒకే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్‌ఆర్ రైతు భరోసా, డాక్టర్ వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలును జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారని అన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని అన్నారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాయచోటి నియోజక వర్గంలో 73 సచివాలయాల నిర్మాణాలకు గాను 67 పూర్తి అయ్యాయని, 70 రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు గాను 60 పూర్తి అయ్యాయని, ,60 విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలకు గాను 45 పూర్తి అయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్‌లు నజీర్ అహమ్మద్, లక్ష్మిరెడ్డి, ఎంపిటిసిలు ఎజాస్‌అలీఖాన్, శ్యామ్‌చంద్ర, జెసిఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, జెసిబి శేఖర్, మురళి, రాజు, ఆనంద్, హసన్ భాషా, భాస్కర్ నాయుడు, చంద్రపాల్, రెడ్డి శేఖర్, వెంకటేశ్వర్లు, మల్‌రెడ్డి, యహియాఖాన్, జహీర్‌ఖాన్, జయశంకర్ రెడ్డి, బురాన్‌ఖాన్, రమణ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం

గాలివీడు : ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడులో జరిగిన ఫ్రీ హోల్డ్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తొలివిడత అసైన్మెంట్ కమిటీకి సంబంధించి 118 పట్టాదారులకుగాను 141.36 ఎకరాల విస్తీర్ణపు భూములుకు, చుక్కల భూములు లబ్ధిదారులు1815, విస్తీర్ణం 1986 ఎకరాలును, ఇమామ్ భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులకు పట్టాలు అందచేసి, వాటికి సమ గ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇస్తున్నట్లు తెలిపారు. 2004-2009 కాలంలో వైఎస్‌ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, ఇప్పుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, మండల కన్వీనర్ యదుభూషన్‌రెడ్డి, ఎస్‌కె ఖాదర్ మోహిద్దీన్, వైస్ ఎంపిపి శ్రీనివాసులు, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, గుమ్మా అమరనాథ రెడ్డి, సర్పంచ్‌లు దీప్తి, ఉమాపతిరెడ్డి, కేశవ రెడ్డి, ఉమా ప్రభాకర్, కాల్వపల్లె జానకమ్మలు పాల్గొన్నారు.


భూ పట్టాలను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

మహిళా సంక్షేమానికి పెద్దపీట : నిస్సార్ అహ్మద్



డ్వాక్రా మహిళలకు మెగా చెక్కును అందిస్తున్న నిస్సార్ అహ్మద్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

డ్వాక్రా సంఘాలలోని మహిళల సంతోషమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ అన్నారు. శనివారం నిమ్మనపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాల(తెలుగు) మైదానంలో నిర్వహించిన వైఎస్‌ఆర్ ఆసరా నాలుగవ విడత నిధుల పంపిణీ కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, ఎపిఎండిసి రాష్ట్ర చైర్మన్ షమీం అస్లాం, ఎంపిపి నరసింహులు, మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, స్థానిక నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చారని అన్నారు. ఇప్పటివరకు మూడు విడతలలో వైఎస్‌ఆర్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాన్ని మాఫీ చేస్తూ వచ్చారని, ప్రస్తుతం నాలుగవ విడతలోనూ మండలంలోని 591 స్వయం సహాయక సంఘాలలోని 5202 మంది సభ్యులకు రూ.5.12 కోట్లను అందించారని అన్నారు. సొంత ఇల్లు లేని ప్రతి ఒక్కరికి మంజూరు చేసి, ప్రభుత్వమే స్వయంగా రిజిస్ట్రేషన్ చేసి, లబ్ధిదారులకు ఆ ఇంటిపై సర్వ హక్కులు కల్పించిందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ మాయ మాటలు చెప్పి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తారని, ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరని వారికి అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైసిపిని ఆదరించాలని కోరారు. వాలంటీర్ల సేవలు మరువలేనివని అన్నారు. మండల పరిధిలో 167 మంది వాలంటీర్లు పనిచేస్తుండగా, తవళం గ్రామానికి చెందిన వాలంటీరు బి.శశికళ కు సేవ వజ్రా పురస్కారం అందగా, ఎం. సౌజన్య నిమ్మనపల్లె-2, సి.గీత రెడ్డివారిపల్లి-1, బి.గౌతమి సామకోటవారిపల్లె, జి.సుకన్య తవళం వాలంటీర్లకు సేవారత్న పురస్కారాలు, మిగిలిన వాలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ సదాశివరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్‌ఐ రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు జయప్రకాశ్‌రెడ్డి, సుజాత, ఎంపిడిఒ మైథిలి, ఎపిఎం రజనీకుమారి, వైసిపి సీనియర్ నాయకులు సాయిప్రతాప్‌రెడ్డి,కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే మేడా, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి

ప్రజాశక్తి-నందలూరు

వాలంటీర్ వ్యవస్థ పేదలకు ఒక దిక్సూచిలా మారిందని పలు రాష్ట్రాలు వాలంటీర్ వ్యవస్థను ఆదర్శంగా తీసుకొని కొని రాష్ట్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మండల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల ఇంటి వద్దకే పాలన అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకవచ్చాని అన్నారు. ప్రజా సమస్యలు తీర్చడానికి దేశ చరిత్రలో మొదటిసారి వాలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. కరోనా కాలంలో వాలంటీర్లు చేసిన సేవలు మరువలేని అన్నారు. రానున్న రోజుల్లో వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శేఖర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, సీనియర్ నాయకులు భూమన శివశంకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ శ్రీనాథ్, జెసిఎస్ కన్వీనర్ కరీముల్లాఖాన్, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సౌమ్యనాథ ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి, వైస్ ఎంపిపి అనుదీప్, ఉప సర్పంచ్ ఇబ్బు, నాయకులు పెనుబాల నాగసుబ్బయ్య, అరిగే మనీ, కాకిచంద్ర, ఆనాల మధు యాదవ్, లేబాక నరసయ్య, అరిగే హరిబాబు, ఆటో శంకర, మహబూబ్ బాష, వాలంటీర్లు పాల్గొన్నారు.


వాలంటీర్‌కు పురస్కారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

మదనపల్లి : మదనపల్లి జడ్‌పి హైస్కూల్‌లో వైఎస్‌ఆర్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఎపిఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, జడ్‌పిటిసి ఉదయ్‌కుమార్, చైర్ పర్సన్ మనూజరెడ్డి, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి నూర్ ఆజం, ఎంపిపి రెడ్డెమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్‌జెడి ఆకస్మిక తనిఖీ


పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి రాఘవరెడ్డి

ప్రజాశక్తి-నందలూరు

స్థానిక పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్‌జెడి ఎ.రాఘవరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలని పలు సూచనలు, సలహాలను అందించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వంద శాతం ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవిలత, ఉపాధ్యాయులు సుదర్శన్‌రాజు, వీరారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, సుస్మిత అమర్నాథ్, షఫీ, పవనకుమారి, జగన్ ,ప్రసాద్, శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

సాధారణ ఎన్నికలు 2024కు కేటాయించిన నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సమన్వయంతో పని చేసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆర్‌ఒలు, ఇఆర్‌ఒలు పోలింగ్ కేంద్రాలను వ్యక్తిగతంగా సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో నోడల్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బంది నిర్వహణ, ఎంసిసి, శిక్షణ తరగతులను నిర్వహిం చడం, ఇవిఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్‌ల నిర్వహణ, తదితర ఎన్నికల విధులకు కేటాయించిన నోడల్ అధికారులు, వారికి అనుబంధంగా కేటాయించిన కలెక్టరేట్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఎంసిసి, ఎంసిఎం సి, తదితర పనులకు కేటాయించిన సిబ్బందికి తగిన శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సున్నితమైన , అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించి అవసరమైనచోట మైక్రో అబ్జర్వర్లను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫారం 6, 7, 8 లను త్వరగా పరిష్కరించాలని ఆర్‌ఒ, ఎఇఆర్‌ఒలకు సూచించారు.

తప్పల్లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెకె చౌదరి టిడిపి నాయకులతో కలిసి ఓటర్ల జాబితాలో అవకతవకలపై తహశీల్దార్ జ్ఞానేశ్వరిని కలిసి వివరించారు. పంచాయతీల్లో సమస్యలను తహశీల్దార్‌కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు పార్టీలకు అతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని కోరారు. తప్పుల్లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శేషం రాజు, విఆర్‌ఒ బుజ్జి, రాజశేఖర్‌నాయుడు, బిసి నాయకులు గుండాలయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, వెంకటేశ్వరరాజు, అనంతయ్య యాదవ్, కొత్తూరు ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెంచలయ్య, షబ్బీర్ సాహెబ్, లాయర్ బాలాజీ, నవీన్, పెంచల్ రెడ్డి, కరీంబాషా, తమ్మిశెట్టి శ్రీని వాసులు, రవికుమార్ రాజు ,అద్భుత కుమార్, రమణయ్య పాల్గొన్నారు.


కొరముట్లకు స్వాగతం పలుకుతున్న అంబేద్కర్‌నగర్ వాసులు

సిసి రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాల మైదానం నుంచి అంబేద్కర్ నగర్‌కు వెళ్లే మార్గాన నూతన సిమెంటు రోడ్డుకు శనివారం ప్రభుత్వ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళుగా ఉన్న దారి సమస్యను స్థానిక భూ యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు అంబేద్కర్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయసలహామండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి రత్నమ్మ, ఎంపిటిసి రౌఫ్, ఆంజనేయులు, రాజుగోపాల్, రాజేంద్ర, శారదమ్మ, మండల వ్యవసాయ్య సలహామండలి చైర్మన్ వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, చెంచురామయ్య, రత్తయ్య పాల్గొన్నారు.

ఉచిత ప్రవేశాలపై అవగాహన కల్పించండి : డిఇఒ

ప్రజాశక్తి- బి.కొత్తకోట

ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డిఇఒ శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతిలో 25 ఉచిత ప్రవేశాలు చట్టం 2009 సెక్షన్ 12 (సి) ప్రకారం కల్పించబడిందని అన్నారు. అర్హులైన వారు మార్చి 14, 2024వ తేదిలోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉచిత ప్రవేశాలపై అన్ని మండలాలలోను ఎంఇఒలు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్ర మంలో ఎడి ప్రసాద్‌బాబు, బి.కొత్తకోట, పెద్దమండ్యం ఎంఇఒలు రెడ్డిశేఖర్, మనోహర్ పాల్గొన్నారు.**పుల్లంపేట :** 2024-25 విద్యా సంవత్సరానికి ప్రయివేట్ విద్యాసంస్థల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్‌రాజు, నాగ తిరుమలరావు తెలిపారు. శనివారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలో భాగంగా 1వ తరగతిలో 25 శాతం మంది అర్హులైన పిల్లలకు ఉచిత ప్రవేశాలు కల్పించడంలో కోసం ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2024 ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉచితంగా దరఖాస్తులను cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 1న మొదటి రౌండు, ఏప్రిల్ 15న రెండవ రౌండ్ లాటరీ ద్వారా ప్రవేశ ఫలితాలను ప్రకటింస్తారని తెలిపారు. ఈ ఉచిత ప్రవేశాలకు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలు, బిపిఎల్ లేదా ప్రభుత్వ పేదరిక నిర్మూలన కార్యక్రమాల యొక్క లబ్ధిదారులు, భూమిలేని వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు అర్హులని తెలిపారు.

9న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనెల 29న జిల్లా కేంద్రమైన రాయచోటి కలెక్టర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వేణుగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికులతో కలిసి శనివారం పిటిఎం రోడ్డులో బిల్డింగ్ కార్మికుల సెంటర్ దగ్గర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29వ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు స్థలాలు ఆరోగ్యబీమా తదితర సదుపాయాలు కల్పించాలని, విధుల్లో మరణించిన వికలాంగులైన కార్మికులకు నష్టపరిహారం పెంపుదల చేయాలని అన్నారు. ఇఎస్‌ఐ, పిఎఫ్ కల్పించాలని, లేబర్ కార్యాలయంలో సిబ్బంది కొరత నియంత్రించాలని భవన నిర్మాణ కార్మికులకు పాత పద్ధతిలో ఇసుకను సరఫరా చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు బాలకృష్ణ ,ట్రెజరర్ ఎస్.గఫూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్ : జడ్జి

ప్రజాశక్తి-పీలేరు

మార్చి 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్ విజయవంతనికి అందరూ కృషి చేయాలని పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కె.రవి, జూనియర్ సివిల్ జడ్జి సాకే జ్యోతి తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని, కక్షిదారులకు తమ వంతు న్యాయం అందించాలని తెలిపారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల రాజీకి ఇది ఉత్తమ మార్గమని కక్షిదారులకు వివరించాలన్నారు. రాజీ ద్వారా ఇరు వర్గాలకూ త్వరితగతిన న్యాయం జరుగుతుందని చెప్పారు. మోటార్ వాహన కేసులు, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు పరిష్కరించుకునేందుకు ఇది మంచి మార్గమని అన్నారు. జాతీయ్ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందారు వారు సూచించారు. పోలీసు అధికారులు తమ స్టేషన్ల నుంచి క్రిమినల్, కాంపౌండ్ కేసులను అధిక సంఖ్యలో తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పీలేరు, రొంపిచర్ల ఎస్‌ఐలు, పీలేరు ఎక్సైజ్ సిఐ, ఎక్సైజ్ పులిచెర్ల ఎస్‌ఐ, చంద్రగిరి ఎస్సై, భాకరా పేట, ఎర్ర వారిపాలెం, కెవి పల్లి ఎఎస్‌ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎండి అన్సారీ, న్యాయవాదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయమూర్తులు

క్రైం కార్నర్

పాత నేరస్తులు బైండోవర్

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి తాలూకా పోలీసులు వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 18 మందిని స్థానిక తహశీల్దార్ రమాదేవి ఎదుట శనివారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తాలూకా స్టేషన్ ఎఎస్‌ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, సిఐ ఎన్.శేఖర్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. వీరంతా పాత నేరస్తులు కావడంతో గొడవలు, అల్లర్ల వంటి నేరాలకు దూరంగా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్య కలాపాలు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులంతా అక్రమ మద్యం రవాణా, సారా తయారీ, ఘర్షణలు, హత్యలు, దొంగతనాలు, మోసాలు, హత్యాయత్నాల వంటి కేసులున్న ఆరోపణలు ఎదుర్కొంటున్నా రని తెలిపారు.

9 మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని కాలువపల్లి కొండ ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రైనింగ్ డిఎస్‌పి ప్రశాంత్ ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు సిఐ మధు, ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. ఈ దాడుల్లో 9 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి నుంచి రూ.101300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.